ఆటవిక న్యాయం

వి.శివనాగేశ్వరరావు

వసుంధర ఆరోజే ఆఫీస్‌లో జాయిన్ అవుతున్నది. ఆమె మనసంతా ఆందోళనగా ఉంది. అంతవరకూ ఇల్లే ప్రపంచంలా బ్రతికిన మనిషి, ఒక్కసారిగా బయట ప్రపంచంలోకి అడుగు పెట్టాలంటే ఆందోళన సహజం! తొమ్మిదిన్నర అయ్యేసరికి వసులన్నీ పూర్తి చేసుకొని కూతురుతో 'నేను వచ్చేదాక వరకూ జాగ్రత్తగా ఉండమ్మా!' అని చెప్పి హేండ్ బేగ్ తీసుకొని ఆఫీసుకు బయలుదేరింది.

వసుంధర భర్త భార్గవ బ్యాంక్ ఆఫీసర్. వసుంధర లాంటి భార్య దొరకడం నిజంగా అదృష్టమని భార్గవ చాలా సార్లు అనుకునేవాడు. కారణం మంచి భార్యకు కావలసిన లక్షణాలన్నీ వసుంధరకు ఉన్నాయి. ఇంటిని తీర్చిదిద్దడం, పిల్లలను సక్రమంగా పెంచడం, భర్తను అన్ని వేళలా సంతోష పరచడం వసుంధరకు బాగా తెలుసు. మగవాడి ఆత్మ తృప్తి డబ్బు సంపాదించడంలోనే, కీర్తి గడించడంలోనూ లేదు. మంచి భార్యను పొందడంలో ఉంది అని భార్గవ తన ఫ్రెండ్స్‌లో అనేవాడు.

వాళ్ళిద్దరికీ ఒకమ్మాయి. పేరు రాధిక. కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతున్నది. జీవితం ఆనంద దాయకంగా గడిచిపోతుండగా హఠాత్‌గా భార్గవ్ హార్ట్‌టాక్‌తో మరణించాడు. అది ఎవరూ ఊహించని పరిణామం. అతని మరణవార్త విన్న ప్రతి ఒక్కరూ ఎంతో ఆరోగ్యంగా ఉండే భార్గవకు హార్ట్ ఎటాక్ ఏమిటి? అని ఆశ్చర్యపోయారు.

వసుంధర భర్త మరణానికి తీవ్ర మనస్తాపం చెందింది. తనూ చచ్చిపోవాలనుకుంది. కానీ రాధికను చూసి ఆ ఆలోచన విరమించుకుంది.

భార్గవకు గాని, వసుంధరకు గాని చెప్పుకోదగ్గ బంధువులు లేరు. అది తెలిసిన బ్యాంక్ స్టాఫంతా అండగా నిలిచారు. దగ్గరుండి భార్గవ దహన సంస్కారాలు జరిపించారు. బ్యాంక్ మేనేజర్ గారు "బాధపడకమ్మా! బ్యాంక్ భార్గవను తెచ్చివ్వలేదు గాని నీ బ్రతుక్కి ఏ లోటూ లేకుండా మాత్రం చేయగలరు" అని ధైర్యం చెప్పారు.

బ్యాంక్ నుంచి ఆమెకు రావలసిన భార్గవ తాలూకు ప్రావిడెంట్ ఫండ్, ఇంక ఇతరమైన వాటి కోసం ఏర్పాట్లు జరిగిపోయాయి. మూడు వేల్లో వసుంధరకు భార్గవ పనిచేసిన బ్రాంచ్‌లోనే క్లర్క్‌కి పోస్ట్ వచ్చింది. భార్గవ ఎంత ముందు చూపుతో తన చేత మెట్రిక్ పూర్తి చేయించాడో ఆమెకు అర్థమయింది.

వసుంధర బ్యాంక్‌లోకి అడుగు పెట్టగానే ఆమెను చూసిన మెసెంజర్ 'రండమ్మా!' అని మేనేజర్ రూమ్‌లోకి తీసుకు వెళ్ళాడు.

మేనేజర్, వసుంధరను ఆప్యాయంగా పలకరించి, కూర్చోవడానికి కుర్చీ చూపించి, మెసెంజర్‌తో 'శ్రీకాంత్‌ను పంపించు' అన్నాడు. కొంచెం సేపట్లో శ్రీకాంత్ వచ్చాడు. మనిషి ఆరడుగులు ఉంటాడు. బ్లాక్ ప్యాంట్ మీద స్కైబ్లూ షర్ట్ టక్ చేశాడు. ఎర్రటి దేహచ్ఛాయ. ఉంగరాల జుట్టు. చక్కని కనుముక్కు తీరుతో చూడగానే అందగాడనిపించేలా ఉన్నాడు. పెదవుల మీద చెరగని చిరు నవ్వు అతని ప్రత్యేకత.

'గుడ్ మార్నింగ్ సర్' అని విష్ చేశాడు శ్రీకాంత్. 'వెరీ గుడ్ మార్నింగ్ శ్రీకాంత్! మన భార్గవ గారి మిసెస్ ఈ రోజు జాయిన్ అవుతున్నారు. వస్తూతానికి డిస్పాచ్ సెక్షన్‌లో కూర్చో బెడదాము. ఆవిడకు తెలియనివి చెప్తూ కొంచెం హెల్ప్ ఫుల్‌గా ఉండండి' అన్నాడు మేనేజర్. 'అలాగే సర్' అని మేనేజర్ దగ్గర సెలవు తీసుకొని 'రండి మేడం' అన్నాడు శ్రీకాంత్. వసుంధర అతన్ని అనుసరించింది.

వసుంధరను డిస్పాచ్ సెక్షన్‌లో కూర్చోబెట్టి కూల్ డ్రింగ్స్ తెప్పించాడు శ్రీకాంత్. 'భార్గవ గారు నాకు క్లోజ్ ఫ్రండ్. అటువంటి మంచి మనిషి పోవడం దురదృష్టకరం' అన్నాడు శ్రీకాంత్. వసుంధర విశాల వయవాల్లో కన్నీరు చేరింది. అది గమనించిన శ్రీకాంత్ 'సారీ వసుంధర గారూ!' అన్నాడు.

శ్రీకాంత్ పది నిముషాల పాటు ఏ లెటర్స్ ఎక్కడకు పంపాలో ఎక్స్‌ప్లయిన్ చేసి తన సీట్‌కి వెళ్తూ 'వసుంధర గారూ! మీరేం కావాలన్నా సందేహించకుండా నన్ను పిలవండి. నన్ను మీ మనిషిగా భావించండి' అన్నాడు. వసుంధర అలానే అన్నట్లు తల వంకించింది.

మొదటి నెల జీతం అందుకొనేసరికి వసుంధర కాస్తంత ఆఫీస్ వాతావరణానికి అలవాటు పడింది. భార్గవ మీదున్న గౌరవంతో ఆమెను అందరూ ఎంతో అభిమానంగా చూసుకొనే వారు. శ్రీకాంత్ బ్యాంక్ వర్క్ గురించి ఆమెకు తెలియని విషయాలు చెబుతుండేవాడు. ఆమెకు తన మీద తనకు నమ్మకం పెరిగింది.

శ్రీకాంత్ ఒకటి, రెండు సార్లు ఆఫీస్ అయిపోగానే 'రండి వసుంధర గారూ! స్కూటర్ మీద డ్రాప్ చేస్తాను' అని ఆహ్వానించాడు. వసుంధర చిరునవ్వుతో తిరస్కరించింది. శ్రీకాంత్ కూడా మరెన్నడూ అడగలేదు.

ఒక రోజు శ్రీకాంత్, వసుంధరతో 'మీరోసారి మా ఇంటికి రావాలి. మా పేరెంట్స్ మిమ్మల్ని చూడాలంటున్నారు. భార్గవ గారు పోయిన తరువాత వాళ్ళే మీ దగ్గరకు వద్దామనుకున్నారు. అవారోగ్యం వలన రాలేక పోయారు. ప్లీజ్ కమ్' అన్నాడు. వసుంధర కాదనలేక పోయింది.

శ్రీకాంత్ ఆ సాయంత్రం వసుంధరను తనింటికి తీసుకొని వెళ్ళాడు. శ్రీకాంత్ తల్లిదండ్రులు ఆమెను ఎంతో ప్రేమగా పలకరించి మర్యాద చేసారు. శ్రీకాంత్ ఆమెతో 'కూర్చొని మాట్లాడుతూ ఉండండి. స్నానం చేసి వస్తాను' అని మేడమీది తన గదిలోనికి వెళ్ళాడు.

వసుంధర పావుగంట సేపు శ్రీకాంత్ తల్లిదండ్రులతో మాట్లాడింది. వసుయం అరు కావస్తున్నది. ఇంటి దగ్గర రాధిక ఒక్కతే ఉందన్న విషయం పదే పదే గుర్తుకు రాసాగింది. శ్రీకాంత్ జాడలేదు. వసుంధర ఇంకో పది నిముషాలు చూసి పైకి లేచి 'నేనిక వస్తానండి. ఇంట దగ్గర పాప ఒక్కతే ఉంది. వెళ్ళాలని గారితో చెప్పండి' అంది.

అంతలో శ్రీకాంత్ మెట్లు దిగి క్రిందికి వచ్చి 'అప్పుడే వెళ్తారా?' అన్నాడు. తల స్నానం చేసినట్లున్నాడు. ఉంగరాల జుట్టు మంచి పీట బొట్లు జారి అచ్చాదనమవ లేని ఛాతి మీదకు పడుతున్నాయి. వసుంధర దృష్టి అనాలోచితంగా అతని ఛాతి మీద పడింది. విశాలమైన ఛాతి. బలిష్టమైన భుజాలు, ఆమె మనస్సాక్షణం చలించింది. శ్రీకాంత్ టవల్‌తో తల తుడుచుకుంటూ, ఆమె వంక దీక్షగా చూసాడు. ఆమె కన్నుల్లోని మార్పును శ్రీకాంత్ ఎక్స్‌రే కళ్ళు క్షణంలో గమనించేసాయి. శ్రీకాంత్ మనసులో చిన్నగా నవ్వుకున్నాడు.

వసుంధర అతని మీద నుంచి దృష్టి మరల్చి 'టైమ్ చాలా అయింది వస్తాను' అని వడివడిగా బయటకు నడిచింది. శ్రీకాంత్ గేట్ వరకూ వెళ్ళి సాగనంపాడు.

ఇంటికెళ్ళే సరికి 'ఏమ్మా! ఇంతాలస్యం అయింది?' అంది రాధిక. 'తెలిసిన వాళ్ళింటికి వెళ్ళాను' అంది వసుంధర.

ఆ రాత్రి వసుంధరకు నిద్రపట్టలేదు. శ్రీకాంత్ సుందర రూపం కళ్ళ ముందు కదలాడింది. 'ఏమిటీరోజు? ఏనాడూ లేనిది శ్రీకాంత్ గురించి ఆలోచిస్తున్నాను. అని మనసులో అనుకుంది వసుంధర. ఆమెకు పెళ్ళికి ముందు పాడవైన మనుశ్యుడంటే ఇష్టంగా ఉండేది. భార్గవ కొంచెం పొట్టి. పెళ్ళికి ముందు వసుంధర ఊహించుకున్న లక్షణాలన్నీ శ్రీకాంత్‌కు ఉన్నాయి. తన మనసు చలించడానికి అదే కారణమా? అని ప్రశ్నించుకుంది వసుంధర. ఆమెకు భార్గవ జ్ఞాపకానికి వచ్చాడు. మనసంతా అదోలా అయిపోయింది. ఎంత ప్రేమగా చూసుకొనే వాడు? శ్రీకాంత్ గురించి ఆలోచించడం భార్గ ఆత్మకు అశాంతిని చేకూర్చడమే అనుకుంది వసుంధర. కానీ ఒంట్లో రగిలిన వేడి వల్లారలేదు. అప్పటికప్పుడు వెళ్ళి బక్కెట్‌తో చల్లనీళ్ళు తల మీద కుమ్మరించుకుంది. ఆ రాత్రి వసుంధరకు నిద్ర కరవైంది.

మరునాడు వసుంధర ఆఫీసుకి రాగానే శ్రీకాంత్ ఆమె వదనాన్ని పరిశీలనగా చూసాడు. నిద్రలేమితో ఎర్రబారిన ఆమె కళ్ళు చూసి సంతృప్తి చెందాడు శ్రీకాంత్.

ఆడవాళ్ళను ఆకర్షించడం, అనుభవించడం శ్రీకాంత్ హోబీలు. అదో వినోదం అతనికి. అందుకే పెళ్ళి కూడా చేసుకోలేదు. పెళ్ళెందుకు చేసుకోలేదని ఎవరైనా అడిగితే 'జీవితం అనుభవించడానికి బ్రదర్!' అనేవాడు. అతని దృష్టి ఇప్పుడు వసుంధర మీద పడింది.

అతనూహించినంత తొందరగా వసుంధర అతని వలో పడలేదు. శ్రీకాంత్ అందుకో మాస్టర్ ప్లాన్ ఆలోచించాడు. అందులో భాగంగా శ్రీకాంత్ ఎవరితో చెప్పకుండా సెలవు పెట్టేసాడు. పది రోజులు... పదిహేను రోజులు... వెల రోజులైంది. అతనేమయ్యాడో ఎవరికీ తెలియలేదు. వసుంధర కూడా అతని గురించి ఆలోచించింది.

మొదట శ్రీకాంత్ కన్పించక పోతే ఆమెకు వెలితిగా అనిపించింది. తన ప్రమేయం లేకుండానే తన మనసు శ్రీకాంత్‌తో అటాచ్‌మెంట్ పెంచుకుందని అర్థం చేసుకుంది వసుంధర. పది పదిహేను రోజులు గడిచే సరికి ఆమె మనసును దిటవు చేసుకుంది. శ్రీకాంత్ గురించి ఆలోచించడం మానుకుంది. శ్రీకాంత్ వచ్చాక అతనితో ఎక్కువగా మాట్లాడకూడదని, అతన్ని చూడకూడదని నిర్ణయించుకుంది. ఒకరకంగా శ్రీకాంత్ ఆఫీస్‌కు రాకుండా ఉంటేనే బాగుంది అనుకుంది వసుంధర.

వసుంధర మానసిక పరిస్థితి అలా ఉండగా, నెల రోజుల తరువాత ఆఫీస్‌లో అడుగు పెట్టాడు శ్రీకాంత్. మనిషి కొంచెం చిక్కాడు. గడ్డం పెరిగింది. ఎవరితోనూ ఎక్కువగా మాట్లాడలేదు. వసుంధరతో అసలు మాట్లాడలేదు. ఆమె వంక కన్నెత్తి కూడా చూడలేదు. అది వసుంధర ఊహించలేదు. తమ మాట్లాడ కూడదనుకున్నది. అలాంటిది అతనే మాట్లాడక పోయే సరికి స్త్రీ సహజమైన కుతూహలం ఆమె మనసులో ఆవరించింది. శ్రీకాంత్ ఆశించింది కూడా అదే.

వారం దాటాక ఒక రోజు శ్రీకాంత్ ఆమె సెక్షన్‌లోకి మడిగాలిలా వచ్చాడు. అప్పుడు అక్కడ వసుంధర తప్ప మరెవరూ లేరు. 'నేను వచ్చిపోవాలనుకుంటున్నాను' అన్నాడు శ్రీకాంత్. 'ఎందుకు?' అంది వసుంధర. 'కారణం మీరే!' అని బాంబు పేల్చాడు శ్రీకాంత్. 'నేనా!' అంది వసుంధర అయోమయంగా.

'అవును మీరే! నీవాడైతే మిమ్మల్ని చూసానో ఆ క్షణమే నా మనసు వశం తప్పింది. సెలవు పెట్టడానికి కారణం కూడా అదే. మిమ్మల్ని చూడకుండా ఉండాలని, మిమ్మల్ని మరచి పోవాలని ప్రయత్నించాను. నా వల్ల కాలేదు. మీరు లేదు లేకుండా బ్రతక లేనని తెలుసుకున్నాను. మీరు ఒప్పుకుంటే మీ నుదుటికి తిలకం దిద్ది, అగ్ని సాక్షిగా వివాహమాడతాను' అన్నాడు శ్రీకాంత్.

అతనికేం చెప్పాలో వసుంధరకు అర్థం కాలేదు. శ్రీకాంత్ 'సాయంత్రం అయిదింటికి మా ఇంటికి రండి. మీరు రాకపోతే ఈ పాయిజన్‌తో ప్రాణం తీసుకుంటాను' అని ప్యాంట్ జేబులో నుంచి ఒక బాటిల్ తీసి చూపించి విసురుగా బయటకు వెళ్ళిపోయాడు.

వసుంధరకు ఏం చేయాలో పాలుపోలేదు. శ్రీకాంత్ ఆవేశంలో ఉన్నాడని తెలుస్తున్నది. తను వెళ్ళకపోతే ప్రాణం తీసుకుంటాడేమో! ఆ ఆలోచనతో ఆమె గుండె దడ దడ లాడింది. చివరికి శ్రీకాంత్ ఇంటికి వెళ్ళడానికే నిర్ణయించుకుంది. అతన్ని కలిసి తమ వయసుల మధ్య నున్న తేడా గుర్తు చేసి అతన్ని కన్విన్స్ చేయాలనుకుంది.

సాయంత్రం అయిదు అయ్యేసరికి శ్రీకాంత్ ఇల్లు చేరింది. ఇంట్లో ఎవరూ కన్పించలేదు. పని మనిషి 'బాబు గారు మేడమీదున్నారు' అని చెప్పింది. వసుంధరకు ఎందుకో పైకి వెళ్ళాలని పించలేదు. అలానే బయటకు వెళ్ళాలనిపించలేదు. రెండు నిముషాలు ఆలోచించి మేడ మీదకు వెళ్ళింది.

ఆమెను చూడగానే 'ఏం నిర్ణయించారు?' అని ప్రశ్నించాడు శ్రీకాంత్. 'చూడు శ్రీకాంత్! నా వయసు ముప్పై అయిదు. నీకు ముప్పై లోపే ఉంటుంది. జీవితంలో అన్ని అనుభవాలు చవిచూసిన దాన్ని. జీవితం అంటే ఏమిటో తెలియని వాడివి నీవు. నీకూ నాకూ పొత్తెలా కుదురుతుంది? పెళ్ళీడు కొచ్చిన కూతుర్ని ఉంచుకొని నిన్నెలా పెళ్ళాడగలను?' అంది. ఆమెకు తను చెప్పదలచుకున్నది ఖచ్చితంగా చెప్పానన్న నమ్మకం కలిగింది.

అది విన్న శ్రీకాంత్ ఆమెకు సన్నిహితంగా వచ్చి ఆమె కళ్ళలోకి సూటిగా

చూసాడు. వసుంధర తల దించుకుంది. ఒక్కుదుటున ఆమెను కౌగిలించుకుని 'అన్నీ నాకవసరం. నాకు నీవు కావాలి. అంతే!' అని ఆమెకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా ఆమె అందాన్ని అనుభవించాడు.

* * *

'అమ్మా! మీకు ఫోను!' అన్నాడు మెసెంజర్ వసుంధరతో. వసుంధర ఫోన్ దగ్గరకు వెళ్ళి 'హలో! వసుంధరా స్పీకింగ్' అంది.

అటునుంచి 'నేను డా. హేమను మాట్లాడుతున్నాను. మీతో ఒక ముఖ్య విషయం మాట్లాడాలి. సాయంత్రం ఆఫీస్ అవగానే ఒకసారి హాస్పిటల్‌కి రండి' అన్న స్వరం వినిపించింది. 'అలానే' అని ఫోన్ క్రెడిల్ చేసింది వసుంధర. డా. హేమ ఎందుకు రమ్మందో మాత్రం అర్థం కాలేదు.

ఆ సాయంత్రం వసుంధర డా. హేమను కలిసింది. డా. హేమ, వసుంధరను సాదరంగా ఆహ్వానించి కూర్చోవడానికి కుర్చీ చూపించింది. 'చూడండి వసుంధర గారూ! మీకో విషయం చెబుతాను. విని కంగారు పడడమో, బాధ పడడమో చేయకండి. ఇటువంటివి ఈ రోజుల్లో సర్వ సాధారణమై పోయాయి' అంటున్న హేమ వంక వసుంధర విచిత్రంగా చూసింది.

డా. హేమ దేనిగురించి మాట్లాడుతున్నదో వసుంధరకు అర్థం కాలేదు. అది గమనించిన డాక్టర్ 'ఉదయం మీ రాధిక నాదగ్గరకు వచ్చింది. తనిప్పుడు ప్రెగ్నంట్. అబార్షన్ చేయమని అడిగింది. ముందుగా మీతో ఒక్కమాట చెప్పాలని రాధికను రేపు రమ్మన్నాను' అంది.

డా. హేమ మాటలకు వసుంధర విశ్రేష్టురాలైంది. అభం శుభం ఎరుగని పసిదని తను అనుకొనే రాధిక గర్భవతా? తనతో ఒక్కమాట కూడా చెప్పకుండా అబార్షన్ కోసం డాక్టర్ని కలిసిందా? వసుంధర, మనసును ఆలోచనల నుంచి తప్పించి 'థేంక్యూ డాక్టర్! మరలా కలుస్తాను' అనిహాస్పిటల్ నుంచి బయటకు వచ్చింది.

ఆటోలో ఇల్లు చేరింది. తలలోని నరాలన్నీ చిట్లిపోతున్న ఫీలింగ్. ఇంట్లో అడుగు పెట్టేసరికి రాధిక దిగులుగా సోఫాలో కూర్చొని కనిపించింది. వసుంధర రాధికతో ఏం మాట్లాడలేదు. ముందుగా బాత్‌రూమ్‌కి వెళ్ళి చన్నీటి స్నానం చేసింది. కొంచెం రిలీఫ్‌గా అనిపించింది.

రాధికను మందలించి ప్రయోజనమేముంది? రాధిక నిజంగా నుంచిపిల్ల. అటువంటి అమ్మాయి తప్పు చేసిందంటే ఎవడో నమ్మకంగా మోసం చేసి ఉండాలి? వాడెవడో ముందు తెలుసుకొని తరువాత ఏం చేయాలో ఆలోచించాలనుకుంది వసుంధర.

వెళ్ళి తమా సోఫాలో కూర్చొని రాధిక తలను తన ఒడిలోకి చేర్చుకొని ప్రేమగా అడిగింది. 'చెప్పమ్మా! నీవు తల్లిని కావడానికి కారణం ఎవరు? నీ కాలేజ్‌మేటా?' అని. రాధిక కళ్ళు ఆశ్చర్యంతో పెద్దవయ్యాయి. అది గమనించిన వసుంధర 'డాక్టర్ హేమ నాకంతా చెప్పింది. ఏమీ దాచకు నిజం చెప్పు' అంది. రాధిక తల్లిదగ్గర ఏమీ దాచదలుచుకోలేదు. 'అతను నా క్లాస్ మేట్ కాదు. నీ కొలీగ్ శ్రీకాంత్' అన్నది.

వసుంధర అదిరి పడింది. రాధిక చెప్పింది ఆమెకు పిడుగు పాటులా తోచింది. రాధిక చెప్పడం ప్రారంభించింది. 'శ్రీకాంత్ అప్పుడప్పుడు నన్ను స్కూటర్ మీద కాలేజ్ దగ్గర డ్రాప్ చేసేవాడు. అతను చెప్పే కబుర్లు నాకెంతో ఇష్టం. ఎవరూ లేని మనకు అతను ఆత్మీయుడిలా అనిపించాడు. డాడీ తరుచూ అతనితో 'శ్రీకాంత్! నీలాంటి మంచివాడు ఎక్కడో గాని ఉండడు. మా అమ్మాయినిస్తాను. మేరేజ్ చేసుకుంటావా?' అనేవారట. అతనది పదే పదే చెబుతుంటే డాడీ కోరిక తీర్చాలనిపించేది. తరువాత, తరువాత 'రాధీ! నీ పెళ్ళి మీ అమ్మకో ప్రాబ్లమ్ కాకూడదు. నీవు ఒప్పుకుంటే పైసా కట్నం లేకుండా నిన్ను పెళ్ళాడతాను' అనేవాడు. నాకది నిజమేనిపించింది. 'మీ అమ్మకు నేనంటే ఎంతో ఇష్టం. నన్ను నీవు పెళ్ళాడితే సంతోషిస్తుందే గాని కోపగించుకోదు. చెప్పకుండా పెళ్ళి చేసుకొని ఆమెను సర్‌ప్రయిజ్ చేద్దాం అనేవాడు. నేనూ అంగీకరించాను. ఒక రోజు వాళ్ళింటికి తీసుకొని వెళ్ళాడు. 'కాలం మారుతున్నది. మనమూ అడ్వాన్స్‌గా ఉండాలి' అంటూ ఇంక ఆ తరువాత చెప్పడానికి సిగ్గు పడింది రాధిక. 'నీవు ప్రెగ్నంట్‌వని తెలిసాక అతన్ని కలిసానా' అంది వసుంధర.

'కలిసాను. నన్ను పెళ్ళి చేసుకోమని అడిగాను. పిచ్చిగా నన్ను నిన్నెలా పెళ్ళాడమంటావు? నీవు నాకు కూతురు వరసవుతావు. కావాలంటే మీ అమ్మనడుగు' అని ఎగతాళి చేసాడు శ్రీకాంత్. ఇంటికి వచ్చి చాలా సేపు ఆలోచించాను. అప్పుడు అర్థమయింది అతను నిన్నూ వీట్ చేసాడని. మమ్మీ! నీ తల్లి కూతురు ఇువంటి ట్రాప్‌లో చిక్కుకో కూడదు' అని ఏడ్చింది రాధిక.

వసుంధరకు శ్రీకాంత్ ఎటువంటి వయవంచకుడో అర్థమయింది. అలాంటి వాడిని ఒకే వదంకూడదని నిర్ణయించుకుంది. కూతుర్ని 'మరేం ఫర్లేదు. ఊరుకో!' అని ఓదార్చింది. ఆ రాత్రంతా వసుంధర తీవ్రంగా ఆలోచించింది. మరునాడు మామూలుగా ఆఫీస్‌కి వెళ్ళింది. శ్రీకాంత్‌ని చిరునవ్వులో విష్ చేసి 'ఈ రోజు నా పుట్టిన రోజు. ఈవెనింగ్ మీ ఇంటి దగ్గర సెలబ్రేట్ చేసుకుందాం' అంది. శ్రీకాంత్ ఎవరూ చూడకుండా కన్నుగీటి నవ్వుతూ 'అంతకంటే ఆనందమా?' అన్నాడు.

సాయంత్రం ఆఫీసు నుంచి బయలుదేరేటప్పుడు వసుంధర హేండ్ బ్యాగ్ తెరిచి చూసి అందులో కావల్సింది ఉందో లేదో చూసుకుంది. శ్రీకాంత్ ఇంటికి బయలుదేరింది. శ్రీకాంత్, వసుంధరను చూడగానే 'మెనీ హేపీ రిటర్న్స్ ఆఫ్ ది డే' అంటూ ఆమె భుజం చుట్టూ చేయివేసి నడిపించుకుంటూ తీసుకొని వెళ్ళాడు. అతని స్పర్శ ఆమెకు కంటక ప్రాయంగా తోచింది.

ఆ క్షణాన వసుంధర 'రాధిక ప్రెగ్నెంట్ అని తెలుసు కదా? ఏం చేద్దాం?' అంది. అది విన్న శ్రీకాంత్ 'అది తెలిసే నా దగ్గరకు వచ్చావా?' అన్నాడు. వసుంధర అవునన్నట్లు కనురెప్పలు మూసి తెరచింది. శ్రీకాంత్ బిగ్గరగా నవ్వి 'ఐ నో యిట్ వసుంధరా!

నాతో సుఖం పంచుకున్న ఏ ఆడదీ నన్ను వదులుకోలేదు. రాధిక గురించి నర్సీ అవకు. అబార్షన్ చేయిద్దాం. మీ ఇద్దరు వచ్చి ఇక్కడే ఉండండి' అన్నాడు. ఆమె చేయి హేండ్ బ్యాగ్‌లోకి వెళ్ళి కావలసిన వస్తువును అందుకుంది. మరుక్షణం శ్రీకాంత్ హాలు-దద్దరిల్లేలా కేకపెట్టాడు. అతని గుండెల్లో వసుంధర చేతిలోని కత్తి ఒక్క పాటుగా గుచ్చుకుంది.

ప్రస్తుత పరిస్థితులలో సమాజాన్ని బాగుచేయాలంటే ఆటవిక న్యాయమే సరైన మార్గం అనుకుంది వసుంధర. ఎందరో రాధికలు పుష్పగుచ్ఛాలతో తనను అభినందిస్తున్నట్లు ఫీలైంది వసుంధర.